TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.


సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-93 | పేజీలు:-4 | బుధవారం 11-03-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## ఇరాన్‌తో యుద్ధంలో మేమే గెలుస్తున్నాం

- 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో 51 ఇరాన్ నౌకలను ధ్వంసం చేశామని వెల్లడి
- ఇరాన్ క్షిపణి సామర్థ్యం 10 శాతానికి పడిపోయిందన్న ట్రంప్
- 5000 లక్ష్యాలను ఛేదించామని స్పష్టీకరణ
- కొన్ని రోజుల్లోనే ఈ సైనిక చర్య ముగియవచ్చని ట్రంప్ సూచన



ఇరాన్‌తో జరుగుతున్న సైనిక చర్యలో అమెరికా, ఇజ్రాయెల్ నిర్ణయాత్మక విజయం సాధిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మిగతా 2లో

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్

పశ్చిమాసియాలో గరిష్ట స్థాయికి చేరిన ఉద్రిక్తతలు

ఇరాన్‌కు వ్యూహాత్మక మద్దతును ప్రకటించిన పుతిన్



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరిన వేళ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్‌కు తన మద్దతును ప్రకటించారు. ఇజ్రాయెల్, అమెరికాలతో మిగతా 2లో

## వారసత్వాల ద్వారా రాజకీయాల్లోకి రాలేదు



- వారసత్వాల ద్వారా రాజకీయంలోకి రాలేదని, ఉద్యమాల ద్వారానే రాజకీయ నాయకుడిగా ఎదిగానని అక్రమ కేసులకు భయపడేది లేదని, న్యాయవ్యవస్థ పై నమ్మకం ఉందని..ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం తప్పదని మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు.
- ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ నాయకులు ఆగడాలు చలాయిస్తున్నారని తెలిపారు.
- బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే నెపంతో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా దిగిన సమయంలో పోలీసులు కేసు నమోదు చేశారు.

వారసత్వాల ద్వారా రాజకీయంలోకి రాలేదని, ఉద్యమాల ద్వారానే రాజకీయ నాయకుడిగా ఎదిగానని అక్రమ కేసులకు భయపడేది లేదని, మిగతా 2లో

### అందుకే ఢిల్లీ కాలుష్యాన్ని, బెంగళూరుల

## ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నాయి

### గ్రేహౌండ్స్‌ను ఇంకోచోట వాడుకోవాలి

- పోస్టింగులు ఎలా వస్తున్నాయో చూస్తున్నారుగా..
- పాలకులకు దూరదృష్టి లేకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తున్నాయన్న సీఎం
- కొత్త సవాళ్లు ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్ గ్రేడ్ కావాలన్న ముఖ్యమంత్రి
- సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్లే అన్న సీఎం
- దేశ రాజధాని ఢిల్లీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోందని, బెంగళూరును ట్రాఫిక్ సమస్య వేధిస్తోందని, ముంబై, చెన్నై నగరాలు వరద సమస్యలను చూస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



దేశ రాజధాని ఢిల్లీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోందని, బెంగళూరును ట్రాఫిక్ సమస్య వేధిస్తోందని, ముంబై, చెన్నై నగరాలు వరద సమస్యలను చూస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు దూరదృష్టి లేకపోవడం వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. పోలీసు అధికారుల రీట్రీట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారానే పోలీసు శాఖకు గౌరవం పెరుగుతుందని అన్నారు. మిగతా 2లో

## 'ప్రభుత్వం ఎవరిది? కాంగ్రెస్‌దా..?, ఓవైసీదా?'

కార్యకర్తల అంకితభావమే బీజేపీ బలం

ఓవైసీ పిలుపుతో వేల కోట్లు సమీకరిస్తామని అంటున్నారు

తెలంగాణలో ప్రజాపాలన నడవడంలో లేదని, రజాకార్ పాలన నడుస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ధ్వజమెత్తారు.

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ నిర్ణయం తీసుకునే ముందు ఓవైసీ అనుమతిని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటున్నారని ఆరోపించారు.



హైదరాబాద్: తెలంగాణలో ప్రజాపాలన నడవడంలో లేదని, రజాకార్ పాలన నడుస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ నిర్ణయం తీసుకునే ముందు ఓవైసీ అనుమతిని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ పరిపాలన ఓవైసీ చేతుల్లో ఉందా ? అంటూ ప్రశ్నించారు. ప్రజల కోసం కాదు... మిగతా 2లో

## నిధులు కేంద్రం దయ కాదు తెలంగాణ హక్కు



- తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.
- కేంద్రం నుంచి వచ్చే నిధులు కేంద్రం దయ కాదు.. తెలంగాణ హక్కు అని తెలంగాణ ప్రజలు పనులు చెల్లిస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను మిగతా 2లో

## దేశంలో ఏ అమ్మాయీ అవకాశాల కొరతతో వెనుకబడొద్దు'

### ఏఐ, ఆటోమేషన్‌పై పట్టు పెంచుకోవాలి

యువతకు మోదీ సూచన

"విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, పర్యాటకం, క్రీడలు, సాంస్కృతిక రంగాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే మాధ్యమాలు.

దేశ విద్యా రంగాన్ని వాస్తవిక ప్రపంచ ఆర్థికవ్యవస్థతో అనుసంధానించే ప్రక్రియను మరింత వేగవంతంచేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.



దేశ విద్యా రంగాన్ని వాస్తవిక ప్రపంచ ఆర్థికవ్యవస్థతో అనుసంధానించే ప్రక్రియను మరింత వేగవంతంచేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మిగతా 2లో

## ఇళ్లను కూల్చివేసిన చోటే కొత్త ఇళ్లను నిర్మించి ఇవ్వాలి

### నన్ను ఒక ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారు: కవిత

- వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడ్డ తనను అరెస్ట్ చేశారన్న కవిత
- అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆగ్రహం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారు.



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఖమ్మం జిల్లా

## రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు



- రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు.
- ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. మిగతా 2లో

### ఆరు గ్యారెంటీల చట్టబద్ధతకు

## శాసనసభలో ప్రైవేటు మెంబర్ బిల్లు

### గండిపేట గోల్కొండ రిసార్ట్స్‌లో బీఆర్ఎస్ వర్క్‌షాప్

- గండిపేటలోని గోల్కొండ రిసార్ట్స్ లో నేడు బీఆర్ఎస్ వర్క్‌షాప్ నిర్వహించనుంది.
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్ రావు.. పార్టీ ప్రజాప్రతినిధులకు అసెంబ్లీ వ్యవహారాలు, వ్యూహాలపై అవగాహన కల్పించేందుకు ఈ వర్క్‌షాప్ నిర్వహించనున్నారు.
- కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతపై శాసనసభలో ప్రైవేటు మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు.



గండిపేటలోని గోల్కొండ రిసార్ట్స్ లో నేడు బీఆర్ఎస్ వర్క్‌షాప్ నిర్వహించనుంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్ రావు.. పార్టీ ప్రజాప్రతినిధులకు అసెంబ్లీ వ్యవహారాలు, వ్యూహాలపై అవగాహన కల్పించేందుకు ఈ వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. సభలో ప్రజాప్రతినిధులు ఎలా వ్యవహరించాలి, ప్రజల సమస్యలను ఏ విధంగా లేవనెత్తాలి అనే అంశాలపై వారికి దిశానిర్దేశం చేయనున్నారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన నియమనిబంధనలు (రూల్ బుక్), రాజ్యాంగ సంబంధిత అంశాలు, మిగతా 2లో

## 30 నెలల్లో 'పాలమూరు' పూర్తి



- మార్చి 2027 నాటికి కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ అందుబాటులోకి..
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులపై సమీక్షలో మంత్రి ఉత్తమ్
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వచ్చే 30 నెలల్లో పూర్తి చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వచ్చే 30 నెలల్లో పూర్తి చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామని మిగతా 2లో

# జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ సౌత్ జోన్ హ్యాండ్‌బాల్ పురుషుల జట్టు ఎంపిక



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 10:** జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ పురుషుల జట్టు ఎంపిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఎంపిక ప్రక్రియను సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎంపికలకు చీఫ్ సెలెక్టర్‌గా సీ.ఎం.ఆర్. కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ తోట మోహన్ రావు వ్యవహరించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు తమిళనాడులోని వీ.ఐ.టీ., వెల్లూరులో నిర్వహించబడనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ తరపున పాల్గొననున్నారు అని ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్ తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి క్రీడాకారులు, ఫిజికల్ డైరెక్టర్లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# గండిపేటలోని గోల్కొండ రిసార్ట్‌లో ప్రారంభమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వర్క్ షాపు



**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 10:** హాజరైన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్లు సబితా ఇంద్రారెడ్డి ,తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాసేపట్లో కౌన్సిల్ వైస్ చైర్మన్ బండ ప్రకాష్, శాసన మండలి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తోపాటు పలువురు సీనియర్ నేతల సెషన్స్ అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం

# కూకట్‌పల్లి లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవం గొల్ల కురుమ సంఘం వారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 10:** ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గొల్ల కురుమ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొన్ని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.ఆలయ పరిసరాల్లో నిర్వహించిన జాతర ఉత్సవాలను పరిశీలించి భక్తులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి పుణ్యక్షేత్రాల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలతో వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం నాయకులు నగేష్ యాదవ్, నర్సింగ్ రావు, నర్సింగ్ యాదవ్, గోపాలకృష్ణ కురమ, మల్లేష్ యాదవ్, చైతన్య యాదవ్ మనమ్మ,మల్లమ్మ, లలిత తదితరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయంలో జర్నలిజం విద్యార్థుల శ్రమదానం

ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం.





**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మార్చి 10:** బాచుపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీలో సామాజిక బాధ్యతలో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులు శ్రమదానం చేశారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన “99 రోజుల కార్యాచరణ ప్రణాళిక” లో యూనివర్సిటీ కూడా భాగస్వామ్యమైంది. వర్సిటీ వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు పర్యవేక్షణలో, నోడల్ అధికారి ఆచార్య బీహెచ్. పద్మ ప్రియ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. దీనిలో భాగంగా, తెలుగు విశ్వవిద్యాలయం బాలుర హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. భవన ప్రాంగణాలను, తరగతి గదులను కూడా శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పద్మప్రియ మాట్లాడుతూ హాస్టల్ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. వర్సిటీలో స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా. రత్నశ్రీ, డా. రాధ, జర్నలిజం అధ్యాపకులు డా.షేక్ హసీనా, డా.షేక్ సమీర్, డా.వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ బుకింగ్ వ్యవధిని పెంచుతూ కేంద్రం నిర్ణయం




**మార్చి 10 (నిజం న్యూస్):** రెండు బుకింగ్‌ల మధ్య వ్యవధిని 21 నుంచి 25 రోజులకు పెంపు.. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేసేందుకు కేంద్రం నిర్ణయం.. ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని రిఫైనరీలను ఆదేశించిన కేంద్ర ప్రభుత్వం.. సరఫరాలో గృహావసర సిలిండర్లకే ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం ఆదేశం

# ఇకపై పొలాలకు గడ్డిమందు కొనాలంటే ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి



**మార్చి 10 (నిజం న్యూస్):** పంటపొలాల్లో కలుపు నివారణకు ఉపయోగించే గడ్డిమందు కొనుగోలుపై నిబంధనలు విధించనున్న తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ అధికారులు పొలాలను పరిశీలించి, గడ్డిమందు అవసరమైతే ప్రిస్క్రిప్షన్ ఇవ్వాలని,దాని ఆధారంగా రైతులు గడ్డిమందు కొనుగోలు చేయాలని ఆదేశాలు.

# డిగ్రీ క్రెడిట్స్ తగ్గింపు, 10 కొత్త పీజీ కోర్సులు



**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 10:** డిగ్రీ క్రెడిట్స్ తగ్గింపు, 10 కొత్త పీజీ కోర్సులు రాష్ట్రంలోని డిగ్రీ కోర్సుల్లో క్రెడిట్స్‌ను 142 నుంచి 120కి తగ్గించే పరిశీలనలో ఉంది. కొన్ని పాఠ్యాంశాలను తొలగించి, సిలబస్‌ను కుదించనున్నారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి వెల్లడించారు. క్రెడిట్స్ తగ్గింపు తర్వాత అన్ని వర్సిటీల్లో కామన్ క్రెడిట్ విధానం అమలు చేయనున్నారు. అలాగే, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో 11 కొత్త కోర్సులను 2026-27 విద్యాసంవత్సరం నుంచి ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. కొత్త కోర్సుల నిర్వహణకు ఆసక్తి గల కాలేజీలు మార్చి 23లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# తెలుగు వర్సిటీల మధ్య వివాదం
# ఏపీ వీసీకి తెలంగాణ లీగల్ నోటీసులు




**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 10:** ఏపీ తెలుగు వర్సిటీకి తెలంగాణ వర్సిటీ లీగల్ నోటీసు సంగీత, నృత్య కళాశాలల పరీక్షల నోటిఫికేషన్‌పై అభ్యంతరం విభజన పూర్తవనందున కాలేజీలు తమ పరిధిలోనే ఉన్నాయని తెలంగాణ వాదన ప్రభుత్వం తరఫున సమాధానమిస్తామన్న ఏపీ వర్సిటీ వీసీ ఇటీవలే తెలంగాణ వర్సిటీ పేరును ‘సురవరం ప్రతాపరెడ్డి’గా మార్చిన వైనం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య మరో వివాదం తెరపైకి వచ్చింది. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం గడిచినా ఆస్తుల పంపకాలు ఇంకా పూర్తికాని నేపథ్యంలో రెండు రాష్ట్రాల తెలుగు విశ్వవిద్యాలయాల మధ్య న్యాయపోరాటం మొదలైంది. ఏపీలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం లీగల్ నోటీసులు జారీ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తమ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలు, పాఠశాలల్లో ప్రవేశ పరీక్షల నిర్వహణకు ఏపీ వర్సిటీ నోటిఫికేషన్ ఇవ్వడమే ఈ వివాదానికి మూలకారణం. విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజులు వసూలు చేయడాన్ని తెలంగాణ వర్సిటీ తీవ్రంగా తప్పుబట్టింది. రాష్ట్ర విభజన ప్రక్రియ ఇంకా పూర్తిగా కొలిక్కి రానందున విజయనగరం, గుంటూరు, నెల్లూరు, రాజమహేంద్రవరం, విజయవాడ, కర్నూలులోని ఈ కళాశాలలు, పాఠశాలలు చట్టపరంగా తమ పరిధిలోనే ఉన్నాయని తెలంగాణ వర్సిటీ వాదిస్తోంది. ఈ నేపథ్యంలో తమ పరిధిలోని సంస్థలకు పరీక్షలు నిర్వహించే అధికారం ఏపీ వర్సిటీకి లేదంటూ వీసీకి లీగల్ నోటీసులు పంపింది. ఈ వివాదంపై ఏపీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునిరత్నం నాయుడు స్పందించారు. తెలంగాణ వర్సిటీ నుంచి లీగల్ నోటీసులు అందిన మాట వాస్తవమేనని, దీనిపై ప్రభుత్వం తరఫున తగిన సమాధానం ఇస్తామని ఆయన వెల్లడించారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తవడంతో తెలంగాణ వర్సిటీ ఏపీలో ప్రవేశాలు నిలిపివేసింది. దీంతో ఏపీ ప్రభుత్వం ఇక్కడ కొత్తగా తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి, వీసీని నియమించింది. కాగా, తెలంగాణ అస్తిత్వం, సంస్కృతిని ప్రతిబింబించేలా, అక్కడి తెలుగు విశ్వవిద్యాలయానికి 2024 జూన్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ‘సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం’గా పేరు మార్చిన విషయం తెలిసిందే. తెలంగాణ వైతాళికుడు, సామాజిక సంస్కర్త, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడైన సురవరం ప్రతాపరెడ్డికి గౌరవ సూచకంగా ఈ మార్పు చేశారు. ప్రస్తుతం ఈ రెండు వర్సిటీల మధ్య నెలకొన్న న్యాయపోరాటం ఎలాంటి మలుపు తీసుకుంటుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చెయ్యాలి

- బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పాలభిందెల శ్రీనివాస్.



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మార్చి 10:** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చెయాలనీ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ఉమా మహేశ్వర రెడ్డి కీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రతి సంవత్సరం బడ్జెట్లో 20,000/- కోట్లు కేటాయిస్తాము అని అన్నారు. అదే విదంగా వివిధ సామాజిక తరగతులకు ఆర్థిక సహాయ సహకారాలు చేతు వృతులకు ఆర్థిక సహాయం వంటి హామీలు ఇవ్వడం జరిగింది. అని అన్నారు. కనుక వారం రోజులలో జరిగే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 55వేల కోట్లు కేటాయించి, బీసీ డిక్లరేషన్ హామీలను నిజాయితీగా అమలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఇందిరమ్మ కాలనీ డివిజన్ కార్యదర్శి పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గనికి చెందిన దమ్ము భవానికి 2 లక్షల యాభైవేల రూపాయల LOC ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మార్చి 10:** దమ్ము భవాని అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరడం జరిగింది.. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి దృష్టికి తీసుకెళ్ళి 2.50 వేల రూపాయ మంజూరు చేపించడం జరిగింది.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూఅనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్య సేవలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు... ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, అరుణ్, లక్ష్మణ్, రంగా, సాయి తదితరులు పాల్గొన్నారు


## కూకట్‌పల్లి నియోజకవర్గంలో అవినీతికి తావు లేదు గాదె శివ




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 10:** మహిళా సంఘాల నుంచి టెన్ పర్సెంట్ కమిషన్ వసూలు చేస్తున్న కూకట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ముసాపేట సర్కిల్‌కు చెందిన సీఓ మురళి ఏసీబి అధికారులకు చిక్కిన ఘటన తీవ్రంగా ఖండించదగినది. మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అయితే ఈ పథకాలను కొంతమంది అధికారులు దుర్వినియోగం చేయడం చాలా బాధాకరం.ఈ ఘటన కూకట్‌పల్లి నియోజకవర్గంలో అవినీతికి ఎలాంటి తావు లేదని మరోసారి స్పష్టం చేస్తోంది. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ట్రాజజ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాం.కమిషన్లకు కక్కుర్తి పడి అక్రమాలకు పాల్పడకండి.అలాంటి చర్యలు మీ ఉద్యోగాలను ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉంది. నిజాయితీగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచిస్తున్నాం.

## మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..









రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ధైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.




# తంగం చూపుల్లో తడిసి ముద్దయ్యేలా..!



శ్రీదేవి తనయురాలు తెరంగేట్రం అనగానే అటు బాలీవుడ్ లోనే కాదు సౌత్ లో కూడా ఆమె గురించి డిస్కషన్స్ పెట్టారు. 2018 లో దడక్ తో ఎంట్రీ ఇచ్చిన జాన్వి కపూర్ ఒక్కో సినిమా చేస్తూ ప్రేక్షకులకు దగ్గరవుతూ వచ్చింది. ఇక సౌత్ లో ఆమెకు ఉన్న క్రేజ్ చూసి ఎన్టీఆర్ దేవర సినిమాకు ఓకే చెప్పింది. తెలుగు తెర మీద జాన్వి అందాల ప్రదర్శన దేవర్ 1కు కలిసి వచ్చిందని చెప్పొచ్చు. ఇక దేవర 1 తర్వాత వెంటనే చరణ్ తో కూడా లక్కీ ఛాన్స్ పట్టేసింది. చరణ్ బుచ్చి బాబు కాంబో సినిమాలో జాన్వి కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు బాలీవుడ్ సినిమాలు కూడా చేస్తుంది. ఐతే దేవర తో సౌత్ ఆడియన్స్ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల ప్రేమను రుచి చూసిన జాన్వి కపూర్ ఇక్కడే వరుస సినిమాలు చేయాలని చూస్తుంది. ఐతే సినిమాలతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా జాన్వి కపూర్ ఆడియన్స్ ని మెప్పిస్తుంది. చూపు తిప్పుకోలేని విధంగా జాన్వి అందాల జాతర తన ఫాలోవర్స్ కు స్పెషల్ ట్రీట్ అందిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు మరో క్రేజీ ఫోటో షూట్ తో జాన్వి అదరగొట్టేస్తుంది. లైట్ కలర్ డ్రస్ తో లూజ్ హెయిర్ వేసుకుని అలా తన ఓర చూపులతో మత్తుజల్లేస్తుంది అమ్మడు. అలా తనను చూస్తూ ఉండిపోవాల్సిందే అనేంతగా అమ్మడి లుక్స్ ఉన్నాయి. దేవరలో తంగం గా తన అందచందాలతో అదరగొట్టిన జాన్వి కపూర్ ఓ పక్క నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూనే మరోపక్క గ్లామర్ పరంగా తన స్ట్రెంగ్త్ చూపిస్తుంది. జాన్వి చేసే ఫోటో షూట్స్ కి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. ఆమె గ్లామర్ షోకి పిచ్చెక్కిపోతున్న ఫాలోవర్స్ చాలామంది ఉన్నారు. తెలుగులో తంగం అదే మన జాన్వి ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ కాగా కచ్చితంగా రాబోతున్న సినిమాలతో అమ్మడు మరింత క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఈమధ్య తెలుగు సినిమాలు పాన్ ఇండియా వైడ్ గా సత్తా చాటుతున్న ఈ టైం లో జాన్వి కపూర్ కూడా ఇక్కడే ఎక్కువ ఫోకస్ చేయాలని చూస్తుంది. అటు సినిమాలు ఇటు ఫోటో షూట్స్ రెండు బ్యాలెన్స్ చేస్తూ జాన్వి దుమ్ముదులిపేస్తుంది.

# కేథరిన్ మూడ్ ఛేంజ్ అయినట్టుందే..!






కేథరిన్ థ్రెసా పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ లో అగ్ర కథానాయకుల సరసన నటించింది ఈ బ్యూటీ. బన్ని సరసన %-%సరైనోడు%-% చిత్రంలో లేడీ ఎమ్మెల్యేగా చక్కని నటనతో ఆకట్టుకున్న కేథరిన్ థ్రెసా కెరీర్ లో నటించినవి కొన్ని సినిమాలే అయినా తనకంటూ నటిగా ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. / బెల్లంకొండ సరసన %-%జయ జానకి నాయక%-% చిత్రంలో.. కళ్యాణ్ రామ్ సరసన -%బింబిసార - అనే పునర్జన్మల నేపథ్యంలోని ఫాంటసీ డ్రామాలో నటించింది. %-%మాచర్ల నియోజకవర్గం%-%లో నితిన్ సరసన నటించింది. కానీ వీటిలో బింబిసార మాత్రమే హిట్టు. ఇతర సినిమాలు తనకు కలిసి రాలేదు. చిరు వాల్టేరు వీరయ్యలోను ఈ బ్యూటీ కనిపించింది. కానీ ఇటీవల చాలా కాలంగా తెలుగు చిత్రసీమకు దూరమైంది. ప్రస్తుతం సోషల్ మీడియాల్లో అభిమానులకు చేరువగానే ఉన్న ఈ బ్యూటీ తాజా హాలి ఫోటోషూట్ వైరల్ అవుతోంది. కేథరిన్ కిల్లర్ హాలి లుక్ మతులు చెడగొడుతోంది. అందమైన థై స్లిట్ ఫ్రాకులో కేథరిన్ చెలరేగి ఫోజులిచ్చింది. ఈ ఫోటోషూట్ కి కేథరిన్ ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చింది. ఒకటే డ్రెస్ కానీ..మల్టిపుల్ అంటూ ఆసమూడ్స్ క్తికర క్యాప్షన్ ని ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇటీవల సినిమాల్లేవ్ కాబట్టి కేథరిన్ ఆల్టర్నేట్ ఆదాయ మార్గాలను ఎంపిక చేసుకుంది. సోషల్ మీడియాల్లో నిరంతరం గ్లామరస్ ఫోటోషూట్లు షేర్ చేస్తూ ఫాలోవర్స్ ని పెంచుకుంటున్న కేథరిన్ ఇటీవల పాపులర్ రేస్ కోర్స్ (హార్స్ రైడింగ్) సంస్థతో డీల్ కుదుర్చుకుంది. అందుకు సంబంధించిన వీడియో ఇన్ స్టాలో షేర్ చేసింది కేథరిన్.

# ట్రెడిషనల్ లుక్స్ తోనే భాగ్యశ్రీ హై గ్లామర్ ట్రీట్



తెలుగు సినిమా రంగంలో తన ప్రత్యేకమైన అందంతో యువత హృదయాలను గెలుచుకున్న భాగ్యశ్రీ బోర్సే, తాజాగా మరోసారి తన సోషల్ మీడియాలో ప్రత్యేకమైన లుక్స్ తో ఆకట్టుకుంటోంది. గుండెల్ని తాకే ఎరుపు డ్రెస్ లో భాగ్యశ్రీ చూపిన స్టిల్ ప్యూర్ మ్యాజిక్ అని చెప్పొచ్చు. ఈ ఫోటోల్లో ఆమె చూపులు, చిరునవ్వు నెటిజన్లను మంత్రముగ్ధులను చేశాయి. / భాగ్యశ్రీ కెరీర్ హిందీ చిత్రం యారియాన్ 2 ద్వారా ప్రారంభమైంది. ఆ తర్వాత తెలుగులో హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన మిస్టర్ బచ్చన్ చిత్రంతో పరిచయం అయింది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ తన గ్లామర్ ప్రెజెన్స్‌తో యూత్‌ని బాగా ఆకర్షించింది. అయితే ఈ సినిమా ఆశించిన విజయం సాధించకపోయినప్పటికీ ఆమె అందానికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ తగ్గలేదు. ప్రస్తుతం భాగ్యశ్రీ విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న పాన్-ఇండియా చిత్రం %ఎణ%12లో కథానాయికగా నటిస్తూ మరింత గుర్తింపును అందుకునే దిశగా అడుగులు వేస్తోంది. అలాగే రామ్ పొతినేని తో కూడా ఒక సినిమా చేసేందుకు సిద్ధమైంది. అమ్మడు ఇండస్ట్రీలో గట్టిగానే ఆఫర్స్ అందుకుంటోంది. ఇక లేటెస్ట్ ఫోటోషూట్‌లో భాగ్యశ్రీ ఎరుపు డ్రెస్ లో సంప్రదాయిక లుక్స్ తో పాటు, లేటెస్ట్ గ్లామర్ హంగులతో ఆకట్టుకుంటోంది. ఆమె బొంగురు జుట్టు, తేలికైన ఆభరణాలు ఆమె లుక్‌కు అదనపు ఆకర్షణను తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం ఆమె దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న మరో చిత్రంలో కూడా నటించనుంది. భాగ్యశ్రీ తన ఫోటోషూట్‌లతో, నిత్యం సోషల్ మీడియా ద్వారా అభిమానులను మెప్పించడంలో ముందుంది. ఈ లేటెస్ట్ ఫోటోలు ఆమె వింటేజ్ అందానికి ఒక నిదర్శనమని చెప్పుకోవచ్చు. ఆమె కెరీర్‌లో సక్సెస్ ల్యాండ్‌మార్క్ సాధిస్తే, భాగ్యశ్రీని నెక్ట్ జనరేషన్ స్టార్ హీరోయిన్‌గా వెలుగుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం ఇండస్ట్రీలో హీరోయిన్స్ కొరత ఉంది. సీనియర్ బ్యూటీలు ఫామ్ లో లేరు. సక్సెస్ ట్రాక్ లో ఉన్న బ్యూటీలు బిజీగా ఉన్నారు. కాబట్టి ఓ వర్గం హీరోలకు హీరోయిన్స్ కావాల్సి ఉంది. ఈ తరుణంలో భాగ్య శ్రీకి మంచి అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంది. ఇక తన ఫోటోల ద్వారా భాగ్యశ్రీ అందం, అభినయం రెండింటినీ బలంగా చాటుతోంది. మరి ఆమె తర్వాతి చిత్రాలు మరింత గుర్తింపు తీసుకువస్తాయో లేదో చూడాలి!





# చీరకట్టులో కవ్విస్తున్న రుక్మిణి అందం





కన్నడ భామ రుక్మిణి వసంత్ 'సప్తసాగరాలు దాటి' మూవీ సిరీస్ తో మంచి గుర్తింపు అందుకుంది. అందులో సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత కన్నడ నాట రుక్మిణి స్టార్ట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇక తెలుగు, తమిళ్ భాషలలో కూడా తెరంగేట్రం చేసింది. తెలుగులోకి ఇప్పటికే 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో రుక్మిణి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేదు. / కన్నడంలో 'బగీరా' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. శివరాజ్ కుమార్ తో 'భారతి రంగల్' మూవీ రీసెంట్ గా రిలీజ్ అయ్యి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఇక తమిళంలో విజయ్ సేతుపతి కి జోడీగా 'ఏస్' అనే సినిమా చేస్తోంది. అలాగే శివ కార్తికేయన్ ఏ ఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న చిత్రంలో కూడా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా చేస్తోంది. తెలుగులో కొన్ని సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తోంది. ఇలా మెల్లగా ఒక్కో మెట్టు ఎక్కుతూ తన టాలెంట్ తో రుక్మిణి వసంత్ అందరికి చేరువ అవుతోంది. మరీ ఎక్కువగా గ్లామర్ అవుట్ ఫిట్ లతో కనిపించకపోయిన చక్కనైన చీరకట్టులో కూడా రుక్మిణి వసంత్ సమ్మోహనం చేస్తోంది. అందుకే ఆమెకి కుర్రాళ్ళు ఫ్యాన్స్ గా మారిపోతున్నారు. ఈ బ్యూటీని తెలుగులో మంచి సక్సెస్ ఫుల్ మూవీలో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే రుక్మిణి వసంత్ ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన అప్డేట్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె చేసిన బగీరా మూవీ ఓటీటీలోకి వచ్చింది. ఇందులో ఆమె లుక్స్ కి సంబందించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో చాలా చక్కగా రుక్మిణి ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. మెస్మరైజ్ చేసే అందంతో, మాయ చేసే నవ్వుతో ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో ఒక్క సక్సెస్ పడితే ఆమె రేంజ్ అమాంతం పెరిగిపోతుందని ఫ్యాన్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు.